క్లుప్తంగా

ట్రై సైకిల్ వితరణ



ట్రైసైకిల్ అందిస్తున్న క్లబ్ ప్రతినిధులు

ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మం లయన్స్ క్లబ్ సభ్యులు కుమ్మరికుంట్ల శ్రీనివాసరావు, నరేష్‌ల ఆర్థికసాయంతో శుక్రవారం నగరంలోని లయన్స్ క్లబ్ భవన్‌లో నాయుడుపేటకు చెందిన దివ్యాంగుడు లింగాల వెంకటనారాయణకు రూ.8,400ల విలువ చేసే ట్రై సైకిల్‌ను ప్రతినిధులు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు తల్లపురెడ్డి కృష్ణారెడ్డి, కార్యదర్శి వేముల హనుమంతరావు, జనార్దన్‌రావు, డాక్టర్ రాఘవ రెడ్డి, డాక్టర్ కె.సత్యనారాయణరెడ్డి, కలవకుంట్ల గోపాల్‌రావు, కొంకిమళ్ల విశేశ్వరరావు, ఎం.రవికుమార్, అవోపా కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

రఘునాథపాలెం: మండలంలోని బూడిదంపాడుకు చెందిన తాటి రుషి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యాన కాంగ్రెస్ హెల్పింగ్ హ్యాండ్స్ మిత్ర బృందం తలా కొంత వసూలు చేసి శుక్రవారం రూ.5 వేలను మృతుడి కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తుమ్మలపల్లి నర్సింహారావు, వార్డు సభ్యుడు మంద గోపి, మంద నాగ, మాటేటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

యూసీసీ ఆలోచనను విరమించుకోవాలి

ఖమ్మంమయూరిసెంటర్: కేంద్ర ప్రభుత్వం యూసీసీ ఆలోచనను మానుకోవాలని తన్జీమ్ ఇన్సాఫ్ రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ సలాం డిమాండ్ చేశారు. యూనిఫాం సివిల్ కోడ్ ఆలోచను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సంఘం ఆధ్వర్యాన నగరంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మత కల్లోలాలు సృష్టిస్తుందన్నారు. సీపీఐ నగర సహాయ కార్యదర్శి యనాలి సాంబశివరెడ్డి, ఎస్‌కె.సైదా, ఎస్‌కె.మీరా, ఖలిక్ పాల్గొన్నారు.

'న్యూవిజన్'లో చాక్లెట్ ఫెస్ట్

ఖమ్మం సహకారనగర్: ప్రపంచ చాక్లెట్ డే సందర్భంగా నగరంలోని న్యూవిజన్ పాఠశాలలో శుక్రవారం చాక్లెట్ ఫెస్ట్ నిర్వహించినట్లు న్యూవిజన్ విద్యాసంస్థల చైర్మన్ సీహెచ్‌జీకే.ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అబాద్ అలీ మాట్లాడగా అకడమిక్ డైరెక్టర్ సీహెచ్.కార్తీక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాక్ పోలింగ్



విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈఓ

ఖమ్మం సహకారనగర్: నగరంలోని రాజేంద్రనగర్ ఉన్నత పాఠశాలలో మాక్ పోలింగ్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఈఓ సోమశేఖరశర్మ మాట్లాడుతూ.. పాఠశాలలో నిర్వహించిన ఎస్‌పీఎల్, సీపీఎల్ ఎన్నికల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని తెలుపుతూ పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. హెచ్‌ఎం హరిత, ఉపాధ్యాయులు శ్రీనివాసాచారి ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

బండి సంజయ్ పరామర్శ

ఖమ్మం మామిళ్లగూడెం: ఇటీవల బండి సంజయ్‌ను రాష్ట్ర అధ్యక్షుడిగా తొలగించడంతో మనస్తాపం చెంది ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన బీజేపీ కార్యకర్త గజ్జల శ్రీనివాస్‌ను మాజీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ శుక్రవారం ఫోన్ ద్వారా పరామర్శించారు. త్వరలో ఇంటికొచ్చి కలుస్తానని చెప్పి ఓదార్చారు. ఇంకా పరామర్శించిన వారిలో భూపాలపల్లి జిల్లా ఇన్‌చార్జ్ సన్నె ఉదయ్‌ప్రతాప్, ఖమ్మం జిల్లా కార్యదర్శి నకిరికంటి వీరబద్రం, త్రీటౌన్ ఉపాధ్యక్షుడు కొమ్ము మధు తదితరులు పాల్గొన్నారు.

రాజీనామా..

ఖమ్మం మామిళ్లగూడెం: బోడేపూడి ట్రస్ట్ ద్వారా పేద ప్రజలకు సేవలు అందించనున్న నేపథ్యాన ఆ ట్రస్ట్ నిర్వాహకుడు బోడేపూడి రాజా బీజేపీకి రాజీనామా చేస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణకురాజీనామా పత్రం అందించారు. శుక్రవారం ఖమ్మంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాజా మాట్లాడుతూ తాను ట్రస్ట్ నిర్వహణకు ఎక్కువ సమయం కేటాయించడం వలన బీజేపీకి రాజీమానా చేస్తున్నట్లు పేర్కొన్నాడు.

కమిషనర్‌కు వినతి

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని 51వ డివిజన్‌లోని పాత ఆర్‌ఆర్ స్కూల్ వద్ద గల రోడ్డు మరమ్మతులకు గురై ప్రమాదకరంగా మారిందని వెంటనే మరమ్మతు చేయించాలని స్థానిక కార్పొరేటర్ శీలంశెట్టి రమావీరభద్రం కేఎంసీ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. శుక్రవారం కమిషనర్‌ను కలిసి కార్పొరేటర్ రోడ్డు దెబ్బతిన్న ఫొటోలను అందజేశారు. స్పందించిన కమిషనర్ వెంటనే రోడ్డుకు మరమ్మతులు చేయించాలని డీఈ నవ్యజ్యోతిని ఆదేశించినట్లు కార్పొరేటర్ తెలిపారు.

అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి

- 'వాడవాడకు పువ్వాడ'లో మంత్రి అజయ్‌కుమార్
- నూతన రోడ్లను ప్రారంభించిన మంత్రి



నీటిలో ఆయిల్ బాల్స్ వదులుతున్న మంత్రి అజయ్‌కుమార్

ఖమ్మంమయూరిసెంటర్: నగర ప్రజలకు అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు పూర్తి చేసి నగరాన్ని అన్ని రంగాలలో ముందంజలో నిలుపుతున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తెలిపారు. 'వాడవాడకు పువ్వాడ'కార్యక్రమంలో భాగంగా శనివారం మంత్రి 29, 30వ డివిజన్లలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. అలాగే, ప్రొఫెసర్ జయశంకర్ పార్క్‌లో ఉన్న వారి మాట్లాడాక మిషన్ భగీరథ తాగునీటిని పరిశీలించారు. నీరు పుష్కలంగా వస్తున్నాయని మహిళలు మంత్రితో చెప్పడంతో మంత్రి పువ్వాడ సంతృప్తి వ్యక్తం చేశారు. కాగా, డివిజన్‌లో పర్యటన సందర్భంగా మిరపకాయల తొడిమెలు తీస్తున్న మహిళలను మంత్రి పలకరించి రోజుకు ఎంత లభిస్తోందని ఆరా తీయడమే సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు.

సీసీ రోడ్లు, డ్రెయిన్లు ప్రారంభం..

'సుడా' నిధులతో 30వ డివిజన్‌లో రూ.20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును మంత్రి పువ్వాడ ప్రారంభించి మాట్లాడారు. ప్రతీ గల్లీలో వీడీఎఫ్ టెక్నాలజీతో సీసీ రోడ్లు, డ్రెయిన్లు నిర్మించామని తెలిపారు. ఇంకా అవసరమైన చోట నిర్మాణాలకు రూ.12 కోట్లు కేటాయిస్తున్నట్లు చెప్పారు. అలాగే, ప్రజల వినతి మేరకు ప్రకాష్‌నగర్ గోళ్లపాడు ఛానల్ పై మరో పార్కు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. అతర్వాత మంత్రి ఫ్రై డే.. డ్రై డేను ప్రారంభించారు. పలువురి ఇళ్లలోని కూలర్లలో నిల్వ నీటిని మంత్రి కింద పోయించారు. సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశమున్నందున అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, కేఎంసీ కమిషనర్ ఆదర్శ్ సురభి, కార్పొరేటర్లు గజ్జెల లక్ష్మి, యర్రా గోపి, అసిస్టెంట్ కమిషనర్ మల్లీశ్వరి, ఈఈ కృష్ణాలాల్, ఈఈ రంజిత్, తహసీల్దార్ శైలజ, నాయకులు యర్రా అప్పారావు, పాలడుగు పాపారావు, పత్తిపాక రమేష్, మెంతుల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నగరంలోని 26వ డివిజన్ చర్చి కాంపౌండ్‌లో రూ.90 లక్షలతో నిర్మించనున్న సీసీ డ్రెయిన్ల నిర్మాణ పనులకు మంత్రి పువ్వాడ శంకుస్థాపన చేశారు. అనంతరం మున్సిపల్ సాధారణ నిధులు రూ.24.10 లక్షలతో ఆధునీకరించిన సీఎస్‌ఐ చర్చి కమ్యూనిటీ హాల్‌ను బిషప్ పద్మారావుతో కలిసి మంత్రి ప్రారంభించారు.

యాప్ హాజరును మినహాయించాలని వినతి..

ఖమ్మం సహకారనగర్: వైద్య, ఆరోగ్య శాఖ ఉద్యోగుల హాజరుకోసం ప్రవేశపెట్టిన యాప్‌తో ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నందున తొలగించాలని రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు అఫ్జల్‌హసన్ కకోరారు. ఈమేరకు మంత్రికి వినతిపత్రం అందజేసి మాటాలడారు. టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి ఆర్‌వీఎస్.సాగర్, నాయకులు నందగిరి శ్రీను, జీ.ఎస్.ప్రసాదరావు,



మిర్చి తొడిమెలు తీస్తున్న మహిళలతో మాట్లాడుతున్న మంత్రి

నీరుకొండ చంద్రశేఖర్, మజీద్, నాగుల్‌మీరా, సాయిశిరణ్మయి పాల్గొన్నారు.

పోడు పట్టాలు ఇవ్వాలి..

రఘునాథపాలెం: మండలంలోని పంగిడికి చెందిన రైతులు బానోత్ జయప్రకాశ్, జర్పుల కవిత, జర్పుల రజితలకు మంజూరైన పోడు పట్టాలను కొంతమంది కావాలని అడ్డుకున్నారని మండలంలోని పంగిడి సర్పంచ్ బానోత్ మంగీలాల్ అన్నారు. ఈ విషయమై మంత్రులు పువ్వాడ అజయ్‌కుమార్, కేటీఆర్, హరీష్‌రావులతో పాటు కలెక్టర్ తదితర ఉన్నతాధికారులకు సైతం ఫ్యాక్స్, వాట్సాప్‌ల ద్వారా ఫిర్యాదు చేసినట్లు సర్పంచ్ పేర్కొన్నాడు.

పేద ప్రజల ప్రాణాలంటే అలుసా?

నేలకొండపల్లి/కూసుమంచి: పేద ప్రజల ప్రాణాలంటే ప్రభుత్వానికి అలుసై పోయిందని, అందుకే ఆస్పత్రుల్లో వైద్యులు, సిబ్బందిని నియమించడం లేదని టీపీసీసీ సభ్యుడు రాయల నాగేశ్వరరావు విమర్శించారు. మండల కేంద్రంలోని సీహెచ్‌సీ, పీహెచ్‌సీలను శుక్రవారం సందర్శించయిన ఆయన కనీస సౌకర్యాలు లేకపోవడం, వైద్యులు అందుబాటులో లేరని తెలుసుకున్నారు. అనంతరం సీహెచ్‌సీ వైద్యులు కె.రాజేష్‌తో చర్చించి వైద్య విధాన పరిషత్ సూపరింటెంట్‌కు ఫోన్‌లో సమస్యను వివరించారు. ఆతర్వాత రాయల విలేకరులతో మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్న నేపథ్యాన వైద్యుల పోస్టులు భర్తీ చేయాలని, పదిరోజుల్లో సమస్య పరిష్కారం కాకపోతే ప్రత్యక్ష ఆందోళనలు చేపడతామని చెప్పారు. అనంతరం సీఎల్పీ నేత భట్టి చేపట్టిన పాదయాత్రలో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజినిని కూసుమంచిలోని పార్టీ కార్యాలయంలో ఆయన సన్మానించారు. ఈకార్యక్రమాల్లో ఎంపీటీసీలు రేగూరి వాసవి, దోసపాటి కల్పన, నాయకులు బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల సత్యనారాయణ, దోసపాటి శేఖర్, యడవల్లి నాగరాజు, ఆర్.నారాయణరావు, తోళ్ల బుచ్చాలు, చల్లగుండ్ల భద్రయ్య, చిట్యాల రమేష్, మార్తి కోటి తదితరులు పాల్గొన్నారు.



నేలకొండపల్లి ఆస్పత్రిలో సమస్యలు తెలుసుకుంటున్న నాగేశ్వరరావు

సైబర్ నేరాలపై అవగాహన అవసరం

ఖమ్మంరూరల్: సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని ఎస్‌ఐ షకీర్ అన్నారు. శుక్రవారం మండలంలోని ప్రియదర్శిని ఇంజనీరింగ్ మహిళా కళాశాలలో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఎస్‌ఐ మాట్లాడారు. ఆన్‌లైన్ ద్వారా లావాదేవీలు నడిపేవారు కొత్త వ్యక్తుల మాయమాటలు నమ్మొద్దని, తెలియని మెసేజ్‌లపై క్లిక్ చేయొద్దని, లాటరీ తగిలిందని, రుణాలు ఇస్తామని ఇతరత్రా ఆశ చూపి ఆన్‌లైన్ ద్వారా డబ్బులకు ఎరవేస్తారని, అటువంటి వ్యక్తులు పంపే మెసేజ్‌లకు స్పందించరాదని తెలిపారు. ఒకవేళ సైబర్ నేరగాళ్ల బారిన పడి డబ్బులు పోగొట్టుకుంటే తక్షణమే పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కె.నవీన్, ప్రిన్సిపాల్ డాక్టర్ బి.గోపాల్, హెచ్‌ఓడీలు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్‌ఐ షకీర్

సీజనల్ వ్యాధులను దరిచేరనీయొద్దు

ఖమ్మంమయూరిసెంటర్: వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తపై కేఎంసీలో మేయర్ పునుకొల్లు నీరజ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వర్షాలు పడినప్పుడు నిల్వ ఉన్న నీటిలో దోమలు వృద్ధి చెంది డెంగీ, మలేరియా వంటి ప్రమాదకర వ్యాధులను దరిచేరనీయకుండా ప్రతి శుక్రవారం డ్రై డేను తప్పనిసరిగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలను భాగస్వాములను చేసి వారిలో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో కేఎంసీ కమిషనర్ ఆదర్శ్ సురభి, అసిసెంట్ కమిషనర్ మల్లీశ్వరి, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, కార్పొరేటర్లు కొత్తపల్లి నీరజ, పల్లా రోజ్‌లీనా, పాకాలపాటి విజయనిర్మల, అమృతమ్మ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మేయర్ నీరజ, పక్కన కమిషనర్

కేసీఆర్ హామీలను అమలు చేయాలి

నేలకొండపల్లి: రైతులకు రుణమాఫీ చేస్తామని ఐదేళ్ల నుంచి రైతాంగాన్ని సీఎం కేసీఆర్ నిండా ముంచాడని సీపీఎం జిల్లా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని ఆరెగూడెంలో మాజీ ఉప సర్పంచ్ కొంగర సుబ్బయ్య వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. రైతాంగం కోసం సుబ్బయ్య చేసిన సేవలను కొనియాడారు. కేసీఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కే.వీ.రెడ్డి, పగిడికత్తుల నాగేశ్వరరావు, భూక్యా కృష్ణ, మీగడ లింగరాజు, ఉపేందర్, బండి రామమూర్తి, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మరణ నివేదిక పత్రాల పంపిణీ



నివేదిక పత్రాన్ని అందిస్తున్న దృశ్యం

ఖమ్మం మామిళ్లగూడెం: కాటికాపరుల ఆధ్వర్యాన మరణ నివేదిక ప్రతాలను శుక్రవారం మరణించిన వారి కుటుంబసభ్యులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాటికాపరుల జాంబవంతుడు, సొసైటీ ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి బాబు మాట్లాడుతూ.. ఖననం చేసిన వెంటనే వైకుంఠధామాల్లో ఉండే కార్పొరేషన్ ఉద్యోగులకు వివరాలతో ఫారమ్ పూర్తి చేసి ఆన్‌లైన్ చేసుకుంటే డెత్ సర్టిఫికెట్ పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పంది వేణు, సైదులు, కాశయ్య, పడిశాల వీరస్వామి, చుక్కయ్య, ఏపురి తరుణ్ పాల్గొన్నారు.

బీమా సొమ్ము అందజేత

తిరుమలాయపాలెం: పోస్ట్ ఆఫీస్‌లో రూ.399లతో రూ.10లక్షల టాటా ఇన్సురెన్స్ పథకంలో చేరిన గీత కార్మికుడికి వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన బీమా సొమ్మును ఖమ్మం నార్త్ డివిజనల్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ కోటేశ్వరరావు శుక్రవారం దమ్మాయిగూడెంలో అందజేశారు. మండలంలోని పాతర్లపాడు గ్రామానికి చెందిన గమిని రామ్మూర్తి ఇటీవల తాటి చెట్టుపై నుంచి గాయపడ్డాడు. ఆస్పత్రిలో చికిత్సా నిమిత్తం రూ.60వేలు మంజూరు కాగా శుక్రవారం పోస్టల్ ఇన్‌స్పెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సబ్ పోస్ట్ మాస్టర్లు శంకర్‌రావు, రామకోటేశ్వరరావు, లక్ష్మయ్య, బీపీఎంలు మధు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా

ఖమ్మంమయూరిసెంటర్: మధ్యాహ్న భోజన కార్మికులకు కేరళ తరహాలో రోజుకు రూ.600లు ఇవ్వాలని ఏఐటీయూసీ ఆధ్వర్యాన శుక్రవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ రాష్ట్ర కార్యదర్శి సింగు నర్సింహారావు మాట్లాడుతూ.. చాలీచాలని వేతనాలతో పని చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు గత ఏడాది కాలంగా వేతనాలు అందించడం లేదన్నారు. వెంటనే పాత బకాయిలు చెల్లించి, వేతనం రూ.600లకు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, వర్కింగ్ ప్రెసిడెంట్ రావి శివరామకృష్ణ, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

10న కలెక్టరేట్ ముట్టడి

ఖమ్మంరూరల్: కల్లు గీత కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 10న నిర్వహించే కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని కేజీకేఎస్ జిల్లా అధ్యక్షుడు బోడపట్ల సుదర్శన్ తెలిపారు. శుక్రవారం మండలంలోని ముత్తగూడెంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీలకతీతంగా కలెక్టరేట్ ముట్టడి చేయనున్నట్లు తెలిపారు. గాలి అంజయ్య, కొండం కరుణాకర్, వెంకన్న, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ చేయాలని ఆందోళన

తిరుమలాయపాలెం: ఎన్నికల సమయాన ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని కోరుతూ రైతు సంఘం ఆధ్వర్యాన శుక్రవారం మండల కేంద్రంలోని బ్యాంకుల ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర నాయకుడు గొడవర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రైతులు రుణాల కోసం బ్యాంకులకు వెళ్తే పాత రుణాలు చెల్లిస్తేనే కొత్త రుణాలని ఖాతాలను హోల్డ్‌లో పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే హోల్డ్‌లో పెట్టిన ఖాతాలను తొలగించి కొత్త రుణాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏపీజీవీబీ, డీసీసీబీ బ్యాంకు అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుల్లూరి నాగేశ్వరరావు, బింగి రమేష్, వేగినాటి వెంకట్రావు, కొమ్ము శ్రీను, మద్దినేని వెంకటేశ్వరరావు, వీరన్న, సురేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యాన వినతి

ఖమ్మంవైద్యవిభాగం: ఖమ్మం పెద్దాస్పత్రిలో నిరుపేద రోగులను దృష్టిలో ఉంచుకుని వెంటనే పర్మినెంట్ గుండె సంబంధిత వైద్యుల పోస్ట్ భర్తీ చేయాలని, ట్రెడ్‌మిల్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఆస్పత్రి ప్రిన్సిపాల్ రాజేశ్వరరావుకు సీపీఎం ఆధ్వర్యాన శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు వై.విక్రమ్ మాట్లాడుతూ.. ఆధునిక యంత్రాలు ఉన్నప్పటికీ ట్రెడ్‌మిల్, గుండె ఆపరేషన్ చేసే పూర్తిస్థాయి యంత్రాంగం అందుబాటులో లేరన్నారు. పర్మినెంట్ హార్ట్ డాక్టర్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్ నాయకులు రమేష్, భుక్యా ఉపేంద్ర నాయక్, ఈఏ భద్రం, ఓబీబీ, గణపతి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా..



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

కూసుమంచి: రైతాంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యాన శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దారు వీ.వీ.శకుంతలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు బజ్జూరి వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ.. రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రూ.లక్ష రుణమాఫీ జరగలేదని, వానాకాలం సీజన్ మొదలై నెల కావొస్తున్నా నేటికీ రైతులకు రుణాలు అందడం లేదని, వారికి పంటల బీమాపై వ్యవసాయాధికారులు అవగాహన కల్పించలేకపోయారని అన్నారు. రైతాంగానికి నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెరకుపల్లి వీరయ్య, సైదులు, ఉప్పలయ్య, రంగారావు, విష్ణువర్ధన్, కృష్ణయ్య, మధు, సురేష్, శ్రీను, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

రైల్వేలైన్ అలైన్‌మెంట్ మార్చాలి

ఖమ్మంరూరల్: మండలంలోని విలువైన పంట భూముల నుంచి వెళ్లే డోర్నకల్–మిర్యాలగూడెం రైల్వే లైన్ అలైన్‌మెంట్ మార్చాలని ప్రజాపంథా జిల్లా నాయకుడు గుర్రం అచ్చయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని రెడ్డిపల్లిలో గల ఓ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఇప్పుడున్న రైల్వేలైన్ మోటమర్రి నుండే వెళ్లే అవకాశం ఉన్నా.. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరికాదని, తక్షణమే రైల్వేలైన్ ప్రతిపాదన విరమించుకోవాలని పేర్కొన్నారు. సీపీఎం మండల కార్యదర్శి నంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. ఇప్పటికే పలు ప్రాంతాల్లో జాతీయ రహదారికి, ఎస్‌ఆర్‌ఎస్‌పీ కాల్వల నిర్మాణానికి రైతులు భూములిచ్చి ఇబ్బందులు పడ్డారని తిరిగి ఇప్పుడిస్తే రోడ్డున పడడం ఖాయమన్నారు. సీపీఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్ మాట్లాడుతూ.. భూములు కోల్పోయే రైతులకు రైల్వేలైన్ వస్తోందనే వార్త మరింత కుంగదీస్తోందని తెలిపారు. ఈ సమావేశంలో అఖిల పక్షం నాయకులు బందెల వెంకయ్య, మలీదు నాగేశ్వరరావు, ఉపేందర్, సర్పంచ్ సంధ్యారాణితో పాటు మట్టా వెంకటేశ్వరరావు, జర్పుల లక్ష్మణ్‌నాయక్, రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అఖిల పక్షం నాయకులు

మెనూ కచ్చితంగా అమలు చేయాలి



భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ రమ్య

నేలకొండపల్లి: అంగన్‌వాడీ, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కచ్చితంగా మెనూ అమలు చేయాలని ఎంపీపీ వజ్జా రమ్య సూచించారు. మండలంలోని రాజేశ్వరపురం అంగన్‌వాడీ కేంద్రాన్ని శుక్రవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం రుచి చూసి పలు సూచనలు చేశారు. మెనూ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, కేంద్రాల వద్ద మెనూ బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నంబూరి శాంత, డీసీసీబీ మాజీ డైరెక్టర్ నంబూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

రఘునాథపాలెం: రఘునాథపాలెంలోని గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.మస్తాన్ డిమాండ్ చేశారు. శుక్రవారం పాఠశాలను విద్యార్థి సంఘం నాయకులతో కలిసి ఆయన పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పాఠశాలలో విద్యుత్ వైర్లు వేలాడడంతో పాటు కరెంట్ స్విచ్ బోర్డులు ప్రమాదకరంగా ఉన్నాయని, ఈగల మధ్యే భోజనం చేయాల్సి వస్తోందని, వాటర్ సదుపాయం లేదని, నోట్ పుస్తకాలు ఇంక అందలేదని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న గురుకులాల సమస్యలు పరిష్కరించి సొంత భవనాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మణికంఠ చింటూ గోపి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ

నేలకొండపల్లి: మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ విద్యార్థులకు కందాల ఫౌండేషన్ ఆధ్వర్యాన శుక్రవారం ప్లేట్లు, గ్లాసులను ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి సతీమణి విజయమ్మ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శాంత, ఎంపీపీ రమ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్లు, బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కూనంనేని అరెస్ట్‌కు నిరసన

కూసుమంచి: విభజన హామీలను నెరవేర్చాలని కోరుతూ ప్రధాని మోదీ వరంగల్ రాకను నిరసిస్తూ శుక్రవారం హనుమకొండలో నిరసన తెలుపుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావును పోలీసులు అరెస్ట్ చేయడాన్ని మండల పార్టీ తీవ్రంగా ఖండించింది. ఈమేరకు శుక్రవారం పార్టీ మండల కార్యదర్శి భూక్యా నర్సింహానాయక్ ఆధ్వర్యాన నిరసన కార్యక్రమం చేపట్టి ప్రధాని మోదీ గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలోనాయకులు భూక్యా ప్రసాద్, కిషన్, బాలాజీ, సురేష్, పద్మ, బుజ్జి, కాంతి పాల్గొన్నారు.

మాలల సంక్షేమమే ధ్యేయం

ఖమ్మం మామిళ్లగూడెం: మాలల సంక్షేమమేధ్యేయంగా యూనిటీ ఆఫ్ మాల పనిచేస్తుందని కార్పొరేటర్ బీజీ క్లెమెంట్ తెలిపారు. శుక్రవారం ఖమ్మంలో నిర్వహించిన సంఘ జిల్లా స్టీరింగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 9న ఖమ్మంలో నిర్వహిస్తున్న యూనిటీ ఆఫ్ మాల ద్వితీయ వార్షికోత్సవ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సంఘ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కందుల ఉపేందర్, గుమ్మడి కనకరాజు, సభ్యులు ఎల్లయ్య, కనకయ్య, కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి

ఖమ్మం మామిళ్లగూడెం: నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జనసేన పార్టీ ఆధ్వర్యాన శుక్రవారం ఖమ్మం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ మిరియాల రామకృష్ణ మాట్లాడుతూ.. సరైన అనుమతులు లేని విద్యాసంస్థలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు బండారు రామకృష్ణ, కార్తీక్, అజయ్‌కృష్ణ, దేవేందర్, ప్రవంత్, ఉత్తమ్‌రాజు, శ్రీకాంత్, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

13న విద్యాసంస్థలు బంద్

ఖమ్మంమయూరిసెంటర్: విద్యారంగ సమస్యల పరిష్కారానికై రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 13న ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యాన విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చినట్లు సంఘ జిల్లా కార్యదర్శి టి.ప్రవీణ్ తెలిపారు. శుక్రవారం నగరంలో ఏర్పాటు చేసిన సంఘ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్ విడుదల చేయాలని, ఖాళీ అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలని, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలన్నారు. ఈ సమావేశంలో సంఘ నాయకులు పర్వీన్, ప్రవీణ్‌కుమార్, సంగీత నాయకులు సందీప్, వీరేందర్, తరుణ్, షరీఫా, ప్రవళిక, ఊహ, రమ్య, వినయ్, వేణు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు



తిరుమలాయపాలెం: బీరోలులో ఆవిర్భావ వేడుకలు

తిరుమలాయపాలెం/నేలకొండపల్లి: ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండలాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు చింతిరాల నాగభూషణం, వడ్లమూడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ అలుపెరగని ఉద్యమాలు నిర్వహించిందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధనకు ఈ నెలలో హైదరాబాద్‌లో బహిరంగ సభ నిర్వహిస్తున్న తెలిపారు. నాయకులు బత్తిని సీతారాములు, వెంకమ్మ, వెంకన్న, ఉప్పయ్య, సిద్దుల వెంకన్న, వినయ్, వెంకటేష్, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

బెదిరించినా పోరాటాలు విరమించం

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండలాల్లో పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారం రెండో రోజుకు చేరింది. ఈ సందర్భంగా పలువురు ప్రజాసంఘాల నాయకులు కార్మికుల సమ్మెకు సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. అయితే శాంతియుతంగా సమ్మె చేస్తున్న మాకు ఉన్నతాధికారులు బెదిరింపులకు పాల్పడుతున్నారని ఎంత భయపెట్టినా సమ్మెను మాత్రం విరమించేది లేదని, సమస్యలు పరిష్కరించకపోతే ఉధృతం చేస్తామని హెచ్చరించారు. – సాక్షి నెట్‌వర్క్



రఘునాథపాలెం: కార్మికులకు మద్దతు ఇస్తున్న జేఏసీ కన్వీనర్ పిట్టల మల్లయ్య, కార్మికులు